# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 285

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 18, ఏప్రిల్ 2025


## బిజెపిపి కక్ష సాధింపు చర్యలు



4

# విద్యార్థుల కోసం.. పురుమళ్ల

2



**కొలువుల కోసం ఉచిత శిక్షణ**

**సొంత నిధులతో ఏర్పాటు**

### అసెంబ్లీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ

### త్వరలో తరగతులు ప్రారంభం: పురుమళ్ల శ్రీనివాస్

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏ పేదోడి గడప తొక్కిన అతని పేరే వినిపిస్తుంది. ఏ కుటుంబానికి కష్టం వచ్చినా ముందుండి ఆ కుటుంబ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాడు. నియోజకవర్గానికి పెద్ద అన్నల వ్యవహరిస్తూ తన బలానంత పేద ప్రజల కోసం ధారపోస్తూ సేవలందిస్తున్నాడు మన పురుమళ్ళ శ్రీనివాస్. పదిమందితో నడిస్తే నాయకులవరు 10 మందికి మంచి చేస్తే నాయకులు అవుతారు అనే నానుడికి అద్దం పట్టినట్టు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల శ్రీనివాస్ తన సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి కొలువులు సాధించేలా శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు ప్రారంభించాడు. ఈ మేరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు సైతం స్వీకరించడానికి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాట్లు సైతం సిద్ధం చేశాడు. ప్రస్తుత సమాజంలో ఎంతో మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ను పూర్తి చేసుకొని సర్కార్ కొలువ కొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే సర్కార్ కొలువు కొట్టడానికి అవసరమైన కోచింగ్ తీసుకోవడానికి హైదరాబాద్ వెళ్లి కోచింగ్ కు లక్షలు వేచించి హాస్టల్లో ఉండి ఫీజులు కట్టలేక చాలామంది విద్యార్థులు ఇంటిపట్టునే ఉంటూ స్టడీ మెటీరియల్స్ చదువుకుంటూ పోటీ పరీక్షల్లో సత్తా చాటలేకపోతున్నారు. ప్రతిభ ఉండి సర్కార్ కొలువు సాధించాలి అనే తపన ఉన్న విద్యార్థుల కోసం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ నిపుణులైన అధ్యాపకులచే విద్యార్థుల కి నాణ్యమైన కోచింగ్ అందించి సర్కార్ కొలువు కొట్టేలా ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడానికి శ్రీకారం చుట్టారు. వీఆర్వో వీఆర్ఏ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై గ్రూప్ 4 పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించేలా ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు స్టడీ మెటీరియల్ సైతం అందివనున్నట్లు తెలిపారు. - కరీంనగర్ టౌన్ ఎలగందల టైమ్స్








## భూ సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం

- పెండింగ్‌లో ఉన్న సాదాబైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అండ్ మ్యూటేషన్‌కు భూమి పటం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

3

భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.



## డిజిటల్ తరగతి గదులు ప్రారంభం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాశ్మీర్ గడ్డలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

## 19న చలో దారుస్సలాంను విజయవంతం చేయండి

**ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈనెల 19న హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాం గ్రౌండ్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని యావత్తు ఎంఐఎం పార్టీ నాయకులు శ్రేణులు పార్టీల కతీతంగా ముస్లింలందరూ ఏకమై, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపేందుకు లక్షలాదిగా హాజరై విజయవంతం చేయాలని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ భారీ బహిరంగ సభ కు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ అధ్యక్షుడు మౌలాన ఖాలీద్ సైఫుల్లా రహ్మనీ అధ్యక్షత వహిస్తారన్నారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎంఐఎం పార్టీ శ్రేణులు, నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, ఉలేమా, హుఫ్ఫాజ్, మస్జిద్ ఇమాం, మౌజన్లు, రాబోయే ముస్లిం పిల్లల భవిష్యత్ కోసం శాంతియుత నిరసన తెలిపేందుకు, లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. దాదాపు 500 వాహనాలలో 3000 మందిని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు పురుమళ్ళ చేయూత

- కొలువుల కోసం ఉచిత శిక్షణ
- సొంత నిధులతో ఏర్పాటు
- అసెంబ్లీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ
- త్వరలో తరగతులు ప్రారంభం: పురుమళ్ళ శ్రీనివాస్

**(కరీంనగర్ టౌన్ ఎలగందల్ టైమ్స్)** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏ పేదోడి గడప తొక్కిన అతని పేరే వినిపిస్తుంది. ఏ కుటుంబానికి కష్టం వచ్చినా ముందుండి ఆ కుటుంబ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాడు. నియోజకవర్గానికి పెద్ద అన్నల వ్యవహరిస్తూ తన బలానంత పేద ప్రజల కోసం ధారపోస్తూ సేవలందిస్తున్నాడు మన పురుమళ్ళ శ్రీనివాస్. పదిమందితో నడిస్తే నాయకులవరు 10 మందికి మంచి చేస్తే నాయకులు అవుతారు అనే నానుడికి అద్దం పట్టినట్టు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల శ్రీనివాస్ తన సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి కొలువులు సాధించేలా శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు ప్రారంభించాడు. ఈ మేరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు సైతం స్వీకరించడానికి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాట్లు సైతం సిద్ధం చేశాడు. ప్రస్తుత సమాజంలో ఎంతో మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ను పూర్తి చేసుకొని సర్కార్ కొలువ కొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే సర్కార్ కొలువు కొట్టడానికి అవసరమైన కోచింగ్ తీసుకోవడానికి హైదరాబాద్ వెళ్లి కోచింగ్ కు లక్షలు వేచించి హాస్టల్లో ఉండి ఫీజులు కట్టలేక చాలామంది విద్యార్థులు ఇంటిపట్టునే ఉంటూ స్టడీ మెటీరియల్స్ చదువుకుంటూ పోటీ పరీక్షల్లో సత్తా చాటలేకపోతున్నారు. ప్రతిభ ఉండి సర్కార్ కొలువు సాధించాలి అనే తపన ఉన్న విద్యార్థుల కోసం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ నిపుణులైన అధ్యాపకులచే విద్యార్థుల కి నాణ్యమైన కోచింగ్ అందించి సర్కార్ కొలువు కొట్టేలా ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడానికి శ్రీకారం చుట్టారు. వీఆర్వో వీఆర్ఏ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై గ్రూప్ 4 పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై పట్టు సాధించేలా ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు స్టడీ మెటీరియల్ సైతం అందివనున్నట్లు తెలిపారు.

### ఆసక్తి చూపుతున్న విద్యార్థులు

నియోజకవర్గ పరిధిలోని పేద విద్యార్థులు ఉచితంగా శిక్షణ తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేట్ సంస్థల్లో శిక్షణ తీసుకోవడానికి వేళల్లో డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు ఈ శిక్షణ వరంలా మారనుంది. ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందివ్వనున్నారు. ఇప్పటివరకు విద్యార్థుల నుండి 100కు పైగా దరఖాస్తులు వచ్చాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు. మరికొన్ని దరఖాస్తులు వస్తే త్వరలో క్లాసులు సైతం ప్రారంభం చేస్తామని తెలిపారు.

### సొంత నిధులతో కోచింగ్

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురమళ్ళ శ్రీనివాస్ తన సొంత నిధులతో కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ప్రారంభించారు. అంతేకాకుండా విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందివనున్నారు. కోచింగ్ కు ఎంత మంది విద్యార్థులు వచ్చినా అయ్యే ఖర్చులు మొత్తం తానే భరిస్తానని తెలిపారు.

### ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు చేసుకునే విధానం..

ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డ్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో జ్యోతి నగర్ లోని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.







### త్వరలో తరగతులు ప్రారంభిస్తాం..

**- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్**

సర్కార్ కొలు కోసం ఎదురుచూసే ప్రతి విద్యార్థికి ఈ కోచింగ్ ఉపయోగపడుతుంది. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ అందిస్తాం. ఉచితంగా స్టడీ మెటీరియల్ సైతం ఇస్తాం. ప్రతి విద్యార్థి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మరికొన్ని దరఖాస్తులు వస్తే త్వరలో క్లాసులు ప్రారంభిస్తాం.

# సిపిఐ మహాసభను జయప్రదం చేయండి

**నగర కార్యదర్శి కసి రెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సిపిఐ కరీంనగర్ నగర 11వ మహాసభను నేడు నగరంలోని గణేష్ నగర్లో గల బద్ధం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహిస్తున్నామ ని, ఈ సభను విజయవంతం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు కోరారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి గారలు హాజరై ప్రసంగిస్తారని వారు తెలిపారు. నగరంలోని 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ పోటీ చేయుటకు కార్యకర్తలను సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. నగరంలో గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి పనులు అటకెక్కాయని గత ప్రభుత్వం ఆగ మేఘాల మీద అనేక పనులను శంకుస్థాపనలు చేసి వదిలేసిందని, రోడ్లు, డ్రైనేజీలు మరిచిపోయారని ఆరోపించారు. స్మార్ట్ సిటీ పనుల్లో పూర్తిగా అవినీతి అక్రమాలు జరిగాయని, మానేర్ రివర్ ఫ్రంట్ తీగల వంతెన పనుల్లో పూర్తిగా నాణ్యత లోపించి రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం, ఆరు గ్యా రెంటీలు అర్హులైన వారికి అందే వరకు ఉద్యమాలతో ఒత్తిడి తీసుకువచ్చి పేద ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందే వరకు పోరాట కార్యాచరణ చేస్తామని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం

- పెండింగ్‌లో ఉన్న సాదాబైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అండ్ మ్యూటేషన్‌కు భూమి పటం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్‌లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టంపై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల సాధనకు పోరాటాలు

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మహిళా హక్కుల పరిరక్షణ సాధనే లక్ష్యంగా, అంబేద్కర్, పూలే ఆశయాల సాధన దిశగా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర సాగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర గురువారం హనుమకొండ, హుజురాబాద్ మీదుగా కరీంనగర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ చౌకు వద్ద ఐద్వా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి స్త్రీల సమాన హక్కుల గురించి పొందుపరిచిన మహోన్నతమైన వ్యక్తి అని శ్రీ విద్యావంతురాలు అయితే కుటుంబమంతా విజ్ఞానులుగా మారుతారని శీల చదువు కోసం పాఠశాలలను స్థాపించి చదువు నేర్పిన గొప్ప మూర్తి జ్యోతిబాపూలే అని వీరి ఆశయాల సాధన కోసం మహిళా హక్కుల పరిరక్షణ సాధన కోసం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం కృషి చేస్తుందని అన్నారు. మహిళలపై ఆగాయిత్యాలు జరిగినప్పుడే హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారని మహిళలపై ఆగాయిత్యాలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ పోర్టుల ద్వారా సమస్యలను త్వరగా పరిష్కరించాలని బాధ్యులైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పరిరక్షణ యాత్రకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం, రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి .తిరుపతి, నరేష్ పటేల్ సంపూర్ణమద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్య దర్శిలు కే.ఎన్ ఆశలత, నల్లిగంటి రత్నమాల, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, ఉపాధ్యక్షురాలు ధ్యావా అన్నపూర్ణ,పాండ్రాళ్ల దేవేంద్ర, నగర కార్యదర్శి చేనిరోజా, సహాయ కార్యదర్శి మంచినీళ్ల లావణ్య, జిల్లా కమిటీ, సభ్యులు ఉప్పునూటి లక్ష్మి,మేదర నాగమణి, టి. భవాని, ఎం. రామ, గొలుసుల రజిని, పోతర్ల మానస, తారపాకల మున్న, అంజలి, తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ గవర్నమెంట్

**బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కరీంనగర్ శ్రీనివాస్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నట్టేట మోసం చేసిందని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డిది ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని బిజెపి కరీం నగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ విమర్శించారు. గురువారం గన్నేరువరం మండలం బిజెపి శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో బిజెపి ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఆ దిశలో మండల, గ్రామ, పోలింగ్ బూత్ స్థాయి నియామకాల ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిఉంచుకొని పార్టీని మరింత పటిష్టం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, బద్దం అనంతరెడ్డి, చంద్రయ్య, బలరాం రెడ్డి, అటికం రామచంద్రం, బండి తిరుపతి, గట్టు కిషన్, బుర్ర సత్తయ్య, బోయిన మల్లయ్య, లక్ష్యం పతి కుర్ర హరీష్, నందికొండ సురేందర్ రెడ్డి ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సాయి గణేష్ ,గౌతమ్, వేణు ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శిలాఫలకం ధ్వంసం

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** మండలంలోని సుందరగిరి గ్రామంలో ఇటీవల సీసీ రోడ్ల నిర్మాణం నిమిత్తం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వేసిన శిలా ఫలకాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సమాచారం తెలుసుకున్న చిగురుమామిడి ఎస్ఐ సందబోయిన శ్రీనివాస్ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటనపై ఆరా తీశారు. శిలాఫలకాన్ని ధ్వంసం చేసే అవసరం ఎవరికి ఉంది? ఇది ఆకతాయిల పనా? లేదా ఎవరైనా కావాలనే చేశారా? అనే దానిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిసింది. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పోలీసులను కోరుతున్నారు.ధ్వంసమైన శిలాఫలకం హుస్నాబాద్ టు కరీంనగర్ ప్రధాన రహదారిపై గల ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.




## విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీ చైతన్య

- అనుమతులు లేని పాఠశాలలపై చర్యలేవి..?
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ. హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య ఏకశీల పలు కార్పొరేట్ పాఠశాలల్లో 2023-24 విద్య సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు చేస్తూన్నారని పి ఆర్ ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతు పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. మరికొన్ని పాఠశాలలు పెద్ద పెద్ద హెండిగ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని. ఇవన్నీ జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే విద్యా శాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో మండల విద్యా శాఖ కార్యాలయం ముట్టడిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి విష్ణు నాయకులు సందీప్ రాహుల్ మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆటాపాటలతో విద్యాబోధన

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ ఎం డి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని అన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శనశాలలో అంగన్వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ ఫర్వీన్ పాల్గొన్నారు.

# బిజెపివి రాజకీయ కక్ష సాధింపు చర్యలు

**మంత్రి పొన్నం ప్రభాకర్**




**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుందోని దురుద్దేశంతో బీజేపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గురువారం ఈడీ కార్యాలయం ఎదుట టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని వేధింపులకు గురిచేస్తూ ఆధైర్యపరిచే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించి దేశ ఐక్యత సమగ్రత కోసం గాంధీ కుటుంబంఏ విధంగా పాటు పడ్డారో తెలిసిన ప్రతి భారత పౌరుడు గాంధీ కుటుంబానికి అండగా ఉంటున్నారన్నారు. నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా భారత దేశ ఆస్తి ఆధాని అంబానీకి అప్పగిస్తుంటే దానిని వ్యతిరేకించే రాహుల్ గాంధీ పై మోదీ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారన్నారు. తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనడం కంటే కేసీఆర్ ప్రతిపాదన మేరకు బీజేపీ అధ్యక్షుడు అయినా కిషన్ రెడ్డి చట్టాల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని మీరు మాకు నేర్పే అవసరం లేదని హితువు పలికారు. మేము విచారణ అడ్డుకుంటలేము విచారణకు మా నాయకులు హాజరవుతున్నారని స్పష్టం చేశారు. మీరు చేస్తున్న వేధింపులు దేశ ప్రజలకు చెప్పడానికి ధర్నాలు జరుగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రతిపాదించిన అధ్యక్షుడు పార్టీ ఇద్దరు ట్యూనింగ్ చేసుకొని రాష్ట్ర కార్యక్రమాలను ఎలా అడ్డుకుంటున్నారో.. దేశంలో కూడా రాహుల్ గాంధీ ని అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ చేస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# 'స్టాప్ బెట్టింగ్ సేవ్ లైఫ్' 2కె రన్ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు మరియు ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సే నో టూ బెట్టింగ్ సేవ్ లైఫ్ అనే నినాదంతో నిర్వహించనున్న 2కె రన్ పోస్టర్‌ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మిగతా నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ 2కె రన్‌లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ మధ్య కాలంలో చాలా మంది యువకులు ఆన్ లైన్ బెట్టింగ్‌కి బలై ప్రాణాలు పోగొట్టుకోవడం తీవ్రమైన బాధ గురి చేసిందన్నారు. మన సమాజంలో బెట్టింగ్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారింది. ఇది మనిషిని ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ సంబంధాల పరంగా నాశనం చేస్తుంది. చిన్న సరదాగా మొదలైన పందెం చివరికి తీవ్రమైన వ్యసనంగా మారి, జీవితాన్ని చీల్చేస్తుంది. బెట్టింగ్ వల్ల వస్తున్న దుష్పరిణామాలు ఎన్నో. నష్టపోయిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఆశతో వ్యక్తి మరింత లోతుగా పందెంలో చిక్కుకుంటాడు. ఇలాగే కొన్ని కుటుంబాలు విడిపోవడం, ఆత్మహత్యలకు దారితీసే ఘటనలు కూడా జరుగుతున్నాయి. బెట్టింగ్ అనేది శాశ్వతమైన విజయాన్ని ఇవ్వదు. ఇది తాత్కాలికమైన మోహం మాత్రమే. యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని ఇలా నాశనం చేయకుండా, చదువులో, కెరీర్‌లో, సృజనాత్మకతలో వినియోగించాలి అని అన్నారు. ప్రభుత్వం బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. ప్రజలు కూడా అవగాహన పెంచుకొని, బెట్టింగ్ వ్యసనానికి దూరంగా ఉండాలి. "పందెం ఒక వ్యసనం, దానిని వద్దనండి" అనే సందేశాన్ని అందరం వ్యాపింపజేయాలి అని కోరారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బెట్టింగ్ మహమ్మారి మీద సిట్ వేయడం గొప్ప విషయమన్నారు. యువత ఉద్యోగాలకు ప్రిపేర్ కావాలని యువ వికాసం లాంటి ప్రభుత్వ పతకాలను సరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి గారు బెట్టింగ్, డ్రగ్స్ లాంటి మహమ్మారి ల మీద చేపడుతున్న కఠిన నిర్ణయాల స్ఫూర్తితో యువతని చెడు నుండి పక్కకు మరల్చేందుకు వాటి వల్ల జరిగే నష్టాల మీద అవగాహన కల్పించడం కోసం 2కె రన్ అనే సామాజిక కార్యక్రమం చేపడుతున్న కరీంనగర్ యువజన కాంగ్రెస్ ప్రతినిధులను అభినందించారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు మాట్లాడుతూ మొదటి బహుమతిగా 10,000 రూపాయలు నగతు, రెండవ బహుమతిగా 5,000, మూడవ బహుమతిగా 3,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసిన ప్రతి ఒక్కరికి మెడల్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిమ్ ఫహద్, ప్రధాన కార్యదర్శి అజీమ్, మనకొండూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోర్తి అరవింద్, నాయకులు కేశవ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## కమీషన్లు ఇస్తేనే కార్మికుల పెండింగ్ జీతాలు రిలీజ్ చేస్తారా

**మూడు కోట్లు చెక్ ఇచ్చిన ఉపయోగం లేదు**

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కార్మికుల పెండింగ్ జీతాలకు డిఎమ్ఈ నుండి మూడు కోట్లు చెక్ రిలీజ్ చేసిన ఇంకా పెండింగ్ లో ఉండటం ఏమిటని 10 శాతం కమీషన్ ఇస్తేనే జీతాలు రిలీజ్ చేస్తారని ప్రభుత్వ హాస్పిటల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ ప్రశ్నించారు. గురువారం కార్మికులు విధులు బహిష్కరించి ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వీరారెడ్డి కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు గత వారం క్రితం సమ్మె విరమించినము, కానీ పెండింగ్ జీతాలు ఇవ్వడంలో అధికారులు విఫలమైనరాని విమర్శించారు. కార్మికులు అంటేనే అధికారులు, ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. చేసిన పనికి జీతం ఇవ్వాలని ధర్నా చేస్తే అధికారులు కార్మికుల వద్దకు వచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. వరంగల్ నుండి కూలీలను తెచ్చి హాస్పటల్లో పనిచేపిస్తామని వారికీ రోజుకు 500 ఇస్తామని ప్రభుత్వ హాస్పటల్ అధికారులు బెదిరింపులు చేస్తున్నారని అన్నారు. కార్మికుల జీతాల కోసం డిఎమ్ఈ హైదరాబాద్వారు 3కోట్ల చెక్ ఇచ్చిన ఫైనాన్స్ నుండి అప్రూవల్ రాలేదని కొర్రిలు పెడుతున్నారనీ అన్నారు. కార్మికుల జీతాల బడ్జెట్ కూడా ప్రభుత్వ ప్రభుత్వానికి 10 శాతం కమిషన్ ఇవ్వాళా అని ప్రశ్నించారు. పెండింగ్ జీతాలు వచ్చే వరకు విధులు బహిస్కరించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని గొంతమ్మ కోరికలు కోరడం లేదని కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రతినెల 5వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు పి. అరుణ్, టి. కళావతి, , నాయకులు సుమన్ , మహేష్, మౌనిక, రాజయ్య, రజిత, అరుణ కార్మికులందరు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలి

**సమీక్షలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్**

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** జిల్లాలోని 15 మండలాల్లో పైలట్‌గా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ100 శాతం పూర్తి చేయాలని, రెండో దఫా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 15 గ్రామాలలో 2027 మందికి ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. 730 ఇండ్లకు మార్కింగ్ పూర్తయిందని తెలిపారు.



114 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ కు చేరాయని అన్నారు. మంజూరైన మొత్తం ఇండ్లకు మార్కింగ్ చేసి బేస్మెంట్ లెవల్ వరకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో చర్చించి పనులు పూర్తిచేసేలా చూడాలని పేర్కొన్నారు. రెండవ దఫా ఇండ్లను గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా మంజూరు చేసేందుకు అలాట్మెంట్ జాబితా తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు ఉండటానికి వీలు లేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిటిడిఓ పవన్ కుమార్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**రామడుగు, ఎలగందల్ టైమ్స్:** రామడుగు మండలం గుండి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామండల విద్యాధికారి అంబాటి వేణు కుమార్ హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరుపతయ్య మాజీ ఎంపిటిసి గుండి ప్రవీణ్ మాజీ ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ చిలువేరి స్వప్నఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మ్యాకాల నాగరాజు మడ్డి మనోజ్ ఉత్కం శ్రీనివాస్ మచ్చ పవన్ కళ్యాణ్ మంద రాజశేఖర్ కత్తి సాయి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అటకెక్కించారు

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను, 420 హామీలను అటకెక్కిచ్చిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో గురువారం రోజున తిమ్మాపూర్ మండలం మక్త పల్లి లో సంఘటన సంరచన అభియాన్ (సంస్థాగత నిర్మాణం) ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూమండలంలో పార్టీ ని మరింత బలోపేతం చేయాలనీ, ఆ దిశగా పోలింగ్ బూత్ మొదలుకొని మండల కమిటీ వరకు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం జరగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని తెలిపారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బూట్ల శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షులు గడ్డం అరుణ్, మండల నాయకులు కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




